



# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 16 2025 | సంపుటి :0 | సంచిక : 125 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసుల సోదాలు



వైకాపా నేత వల్లభనేని వంశీ ఇంట్లో పోలీసులు సోదాలు చేపట్టారు.

2

## బీజేపీ కుల గణన చేస్తే.. తన కులం ఏంటో రాహుల్ గాంధీ చెప్తారు కదా:




2

## భారాస కంటే ఎక్కువ వ్యతిరేకత కాంగ్రెస్‌పైనే ఉంది: కిషన్ రెడ్డి




2

# కులగణనలో ఒక్క తప్పు లేదు..

## మోదీ కులంపై నేను చెప్పిందే కిషన్ రెడ్డి



- ఒక్క తప్పు ఉన్నా చూపించండి అంటూ సవాల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రజలు చెప్పిన వివరాలనే నమోదుచేసినట్లు స్పష్టం.
- హిందూ, ముస్లిం బీసీలను కలిపి 56%గా లెక్కించామని, 42% బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని తెలిపారు.
- కేసీఆర్ కుటుంబ సర్వేలో 82 ఎస్సీ కులాలుగా చూపించారని, వాస్తవంగా 59 కులాలే ఉన్నాయని చెప్పారు.
- ప్రధాని మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని చెప్పిన తన వ్యాఖ్యను కిషన్ రెడ్డి కూడా సమర్థించారని స్పష్టం.





తెలంగాణ రాష్ట్రంలో కుల గణన, సర్వేపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఢిల్లీలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశం తర్వాత.. మీడియాతో చిట్ చాట్ చేశారు రేవంత్ రెడ్డి. ఈ సమయంలో కొన్ని అంశాలపై స్పందించారు.

కుల గణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించండి అంటూ సవాల్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఒక్కొక్క ఎన్యుమరేటర్ కు 150 ఇళు కేటాయించాం.. జనం స్వయంగా చెప్పిన వివరాలనే రికార్డుల్లో నమోదయ్యాయి అని వివరించారు.

కేసీఆర్ కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలు మాత్రమే ఉంటే.. అందులో బీసీలు 51 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం, మిగతావాళ్ళు ఓసీలుగా చూపించారు. అదే మా సర్వే మొత్తం 5 కేటగిరీలు ఉందని.. ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పినట్లు స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఆ లెక్క ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56 శాతం అయ్యారని వివరించారాయన.

42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి.. పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తామని.. కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. రాజకీయ జోక్యానికి తావులేకుండా కమిషన్ ద్వారానే ప్రాసెస్ చేస్తున్నట్లు వివరించారు సీఎం రేవంత్.కేసీఆర్ సర్వేలో ఎస్సీలు 82 కులాలుగా చూపించారని.. వాస్తవంగా ఉన్నవి 59 కులాలే అని.. స్పెల్లింగ్ తప్పుగా ఎంట్రీ అయినా దాన్ని మరో కులంగా చూపించారని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసిన నేను పట్టించుకోను.. రాహుల్ గాంధీ చెప్పిన మేరకే కులగణన సహా అన్నీ చేస్తున్నట్లు మీడియా చిట్ చాట్ లో వెల్లడించారు.

పేజి 2లో



ఫ్యూచర్ సిటీని నెట్-జీరో సిటీగా రూపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఐజీబీసీతో ఎంఓయూ కుదుర్చుకుంది.

## ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం : భట్టి

- ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని ఈవీ పాలసీ తీసుకువచ్చింది.
- హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాల విస్తరణ కోసం రూ.10,000 కోట్లు కేటాయించి, మూసీ నదీ సుందరీకరణ పనులు ప్రారంభించారు.
- తెలంగాణలో స్థిరాస్తి వ్యాపారం అభివృద్ధి చెందుతూ ఉండగా, వ్యాపారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పేజి 2లో

## కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. పేజి 2లో

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే




ఖమ్మం: బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2లో

## తెలంగాణ ఆడబిడ్డలారా..

ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం: కేటీఆర్



2లో

- సాగు నీరు లేక, పంటలు ఎండిపోతున్నా పట్టింపు లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు.
- బీఆర్ఎస్ హయాంలో రద్దు చేసిన నీటి తీరువానను మళ్లీ అమలు చేస్తూ, రైతులను వేధిస్తున్నారని విమర్శించారు.
- రూ. 2 లక్షల రుణమాఫీ సరిగ్గా అమలు చేయకుండా రైతులను సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు.
- రైతులు సంఘటితంగా పోరాడతారని, సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజు దూరం లేదని హెచ్చరించారు.

## రణ్‌వీర్ తరఫున వాదిస్తున్న న్యాయవాది ఎవరంటే?



దిల్లీ : ఇండియాస్ గాట్ లాటెంట్ కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు దాఖలైన విషయం తెలిసిందే. దీంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయనకు న్యాయవాదిగా అభినవ్ చంద్రచూడ్ వ్యవహరించనున్నట్టు సమాచారం.

### ఎవరీ అభినవ్?

అభినవ్ చంద్రచూడ్ ఎవరో కాదు. ఇటీవలే సుప్రీంకోర్టు సీజేఐ బాధ్యతల నుంచి రిటైరైన జస్టిస్ డీవై చంద్రచూడ్ కుమారుడే! అభినవ్ గత ఎనిమిదేళ్లుగా సుప్రీంకోర్టులో ఎలాంటి కేసులు వాదించలేదు. బాంబే హైకోర్టు న్యాయవాదిగా ఉన్నారు. గతంలో జస్టిస్ చంద్రచూడ్ ఒక సమావేశంలో తన ఇద్దరు కుమారులు అభినవ్, చింతన్‌ల గురించి వెల్లడించారు. వారిని సుప్రీంకోర్టులో కేసులు వాదించమని కోరినట్టు తెలిపారు. అయితే ఆయన సీజేఐగా ఉన్న రోజుల్లో వారు ఎలాంటి కేసు వాదించలేదు. జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ వైవీ చంద్రచూడ్ సుప్రీంకోర్టు సీజేఐగా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించారు. ఆయన సుప్రీంకోర్టులో ఉన్న సమయంలోనూ డీవై చంద్రచూడ్ అక్కడ ఏ కేసునీ వాదించలేదు.

### హార్వర్డ్‌లో ఎల్ఎల్ఎం

లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం అభివన్ చంద్రచూడ్ ముంబై ప్రభుత్వ న్యాయకళాశాల నుంచి 2008లో పట్టభద్రులయ్యారు. అనంతరం అమెరికాలోని ప్రతిష్టాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్ఎం చదివారు. కొన్ని అంతర్జాతీయ న్యాయ సంస్థల్లో న్యాయవాదిగా ప్రాక్టీసు చేసినట్టు తెలుస్తోంది. కెరీర్‌లో రాజ్యాంగం, స్వేచ్ఛా ప్రసంగాలకు సంబంధించి అనేక పుస్తకాలు రచించారు.

### అసలీ కేసు ఏంటంటే?

ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణవీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ వివాదం నేపథ్యంలో అపూర్వ మహారాష్ట్రలోని ఖార్ పోలీసుల ముందు హాజరయ్యారు. మరోవైపు.. రణ్‌వీర్ ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. "నేను చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయి. వాటిలో ఎలాంటి హాస్యం లేదు. కామెడీ చేయడం నా బలం కాదు. ఈవిధంగా నా ఛానల్‌కు ప్రచారం తెచ్చుకోవాలని నేను అనుకుంటున్నట్లు చాలామంది భావిస్తున్నారు. కానీ నా ఉద్దేశం అది కాదు. నేను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవాలనుకోవడం లేదు. నన్ను క్షమించండి" అని పోస్టు పెట్టాడు. తానింకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ అనుభవం నేర్పిందని పేర్కొన్నాడు. అయితే వివిధ రాష్ట్రాల్లో కేసులు దాఖలు కావడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.

## ఏఐపై మోదీ చర్యలు మాటలకే పరిమితం: రాహుల్

ఇంటర్నెట్‌డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ కృత్రిమమేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. డ్రోన్ టెక్నాలజీని వివరిస్తూ ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా కొత్త సాంకేతికతను రూపొందించడానికి మనకు బలమైన పునాది కావాలని ఆయన పేర్కొన్నారు.

'డ్రోన్‌లు యుద్ధరంగంలో విప్లవాత్మక మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్‌లు జత చేయడంతో యుద్ధభూమిలో కమ్యూనికేట్ అవుతున్నాయి. అయితే, ఇది కేవలం ఒక సాంకేతికత కాదు. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ ఈ విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారు. ఆయన ఏఐపై టెలీప్రాంప్టర్‌లో ప్రసంగాలు చేసుకుంటూ ఉంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. సాంకేతికతను రూపొందించడానికి మనకు ఒక బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు' అని రాహుల్ విమర్శించారు.

ఇక, డ్రోన్ ఉత్పత్తిలో చైనా పురోగతిని ఉదాహరణగా చూపుతూ.. భారత్‌కు స్పష్టమైన వ్యూహం అవసరమని రాహుల్ నొక్కి చెప్పారు. మన దేశంలో అపారమైన ప్రతిభ కలిగిన ఇంజినీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమన్నారు.

శీష్ మహల్‌పై విచారణకు కేంద్రం ఆదేశం

ఇదిలాఉండగా.. ఇటీవల ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన మోదీ.. ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి అధ్యక్షత వహించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐ తో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు.

## బీజేపీ కుల గణన చేస్తే.. తన కులం ఏంటో రాహుల్ గాంధీ చెప్తారు కదా:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్?కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. శనివారం (ఫిబ్రవరి 15) ఆయన గాంధీభవన్?లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడ్తున్నారని ఫైర్ అయ్యారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి" అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు.

కాగా, శుక్రవారం (ఫిబ్రవరి 14) గాంధీభవన్?లో కుల గణనపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే మాట్లాడుతున్నానని అన్నారు. సర్టిఫికేట్స్?లో మోడీ బీసీ కానీ.. ఆయన మనసు అంత బీసీ వ్యతిరేకి అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మో సం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే రేవంత్ కామెంట్స్?పై బీజేపీ నేతలు ఫైర్ అవుతూ కౌంటర్ ఇస్తున్నారు.

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.

గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

## తెలంగాణ ఆడబిడ్డలారా..

### ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి, సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటని, మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటని ప్రశ్నించారు. నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు, ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా అని నిలదీశారు. తెలంగాణ ఆడబిడ్డలారా ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలంగా ఉండాలని సూచించారు. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్ష ఎందుకని, కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్‌కు ఇంత కోపమా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

"నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు.. ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా??. తెలంగాణ ఆడబిడ్డలారా.. ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్షనా? కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్ కు ఇంత కోపమా??

సాగు నీళ్లిచ్చే సోయి లేదు.. పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు. కానీ.. రైతులు అష్టకష్టాలు పడుతుంటే వేధింపులా?. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిన నీటితీరువాను.. ఐదేళ్ల తరువాత ఇప్పుడు



వసూళ్లకు తెగబడతారా??. తెలంగాణ రైతులంటే అంత అలుసైపోయారా?. ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి గద్దెనెక్కాక నరకం చూపిస్తారా??.

2 లక్షల రుణమాఫీ సక్కగ చేయని సన్నాసులు ఇంత దారుణానికి ఒడిగడతారా??. రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి.. రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా??. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి.. మళ్లీ అప్పులపాలయ్యేలా చేసిన పాపం మీది కాదా కాదా!!. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటి?. మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటి?. వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి.. సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదు. సంఘటితంగా

## భారాస కంటే ఎక్కువ వ్యతిరేకత కాంగ్రెస్‌పైనే ఉంది: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

నల్గొండ: తెలంగాణలో భారాస కంటే ఎక్కువ వ్యతిరేకత కాంగ్రెస్‌పైనే ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. నల్గొండలో పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ పేరుతో ఇచ్చిన హామీని ఇంకా అమలు చేయలేదు. ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసే స్థోమత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. పలు వర్సిటీలు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి విస్మరించారు" అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## కులగణనలో ఒక్క తప్పు లేదు..

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోడీ విషయంలో ఎటువంటి తప్పుడు కామెంట్ చేయలేదని.. ఆయన హోదాను తగ్గించి లేదా అగౌరవపరిచినట్లు మాట్లాడలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

ప్రధాని మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అన్నాను.. కేంద్ర మంత్రి, ఆ పార్టీ నేత కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు. కాకపోతే ఎప్పుడు బీసీగా మారారు అన్న తేదీ సమయం విషయంలోనే తేడా ఉండొచ్చన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే నేను అంగీకరిస్తున్నానని.. మోదీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ అనేది బీజేపీ కూడా ఒప్పుకున్న విషయాన్ని గమనించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం : భట్టి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. "ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చుకున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భట్టి అన్నారు.

## హైదరాబాద్‌లోని వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసుల సోదాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెదేపా కేంద్ర కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను అపహరించి దాడి చేసిన కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా వైకాపా నేత వల్లభనేని వంశీ ఇంట్లో ఏపీ పోలీసులు సోదాలు చేపట్టారు. హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ నివాసంలో పోలీసులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి వంశీ ఫోన్‌పై పోలీసులు దృష్టి సారించారు. దీనిని స్వాధీనం చేసుకుంటే కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో అరెస్టు చేసే సమయంలో ఆయన సెల్‌ఫోన్ దొరకలేదు. వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌ను గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీనిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.

వంశీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో ఇప్పటికే పోలీసులు పిటిషన్ వేశారు. ఫోన్ తమ చేతికి వస్తే గుట్టు వీడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల దృష్టి నుంచి తప్పించుకునేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్‌లో మాట్లాడుతుంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఫోన్‌కు సంబంధించి ఐపీడీఆర్ వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. ఆయన ఎవరెవరితో టచ్‌లో ఉన్నారన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇతర నిందితుల గాలింపులో ఈ సెల్‌ఫోన్ కీలకం కానుంది. పరారీలో ఉన్న నిందితుల కోసం మరో బృందం గాలింపు చేపడుతోంది.

## కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని తెలిపారు.

కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి డిస్కషన్ జరగలేదని క్లారిటీ ఇచ్చారు. మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు.

పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

కుల గణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్?కు పంపుతామని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో కుల గుణన, ఎస్సీ వర్గీకరణ చట్టరూపంలో తీసుకొచ్చి ఆమోదం తెలిపి కేంద్రానికి పంపుతామని చెప్పారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక

ఆదివారం ఫిబ్రవరి 16 2025

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం. ఆరోగ్యకర వాతావరణంలో పని చేద్దాం

**- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో భాగంగా పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**- అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పరిశుభ్రతా చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బంది**

**కరపత్రం దినపత్రిక ఫిబ్రవరి 15 వ విశాఖపట్టణం.**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, ఆరోగ్యకర, ఆహ్లాదకర వాతావరణంలో పని చేద్దామని స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫిబ్రవరి నెల మూడో శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఇతర సంస్థల పరిధిలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తాచెదారం తొలగించారు. గార్డెన్ లోని పిచ్చి మొక్కలను తీసేశారు. తడిచెత్త, పొడిచెత్తను




వేర్వేరు చేస్తూ డస్ట్ బిన్లలో వేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్ను ప్రదర్శించారు. ప్రమాదకర వ్యర్థాలను, తడిచెత్తను, పొడిచెత్తను ఎలా వేరు చేయాలి, ఎలా తరలించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, దాని ఆవశ్యకతను గుర్తించి ఇతరులకు తెలియజేయాలని సూచించారు.భాగంగా ప్రతి




ఒక్కరూ సేకరించిన వ్యర్థాలను వేర్వేరు డబ్బాల్లో వేసి తరలించాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేసి తరలించటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. స్వచ్ఛ విశాఖ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం అందరి చేతా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

## కార్యాలయాల్లో ముమ్మరంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు జిల్లాలోని కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టేషన్, వసతి గృహాలు, ప్రార్థనా మందిరాలు, పర్యాటక ప్రాంతాలు, పార్కులు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ఆయా కార్యాలయాలు, సంస్థల పరిధిలో పరిశుభ్రతా చర్యలు చేపట్టుకొని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, దాని ఆవశ్యకతను అందరికీ తెలియజేస్తామని పేర్కొంటూ ప్రతిజ్ఞ చేశారు.కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉప కలెక్టర్ శేషశైలజ, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

**- ఎల్లంపేట్ జగన్ గౌడ్**
**- ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు**



**కరపత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 15**
సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ గారి 286 వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ జగన్ గౌడ్ మాట్లాడుతూ భారత సాంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్,దేశం పట్ల ధర్మం పట్ల ఆయన ఎన్నో సేవలుచేసారని,దేశంకోసంహిందుధర్మంకోసం,ఆయన సేవలు కొనియాడుతూగిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారు అనిఅన్నారు.సేవాలాల్ మహరాజ్ మానవ మాతృడు కాదు అని దైవంతా సంబుతులనిగిరిజనుల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన నిత్య కృషి వలుడు అనిగిరిజనులు మంచి చదువులు చదువుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందలని ఆశించిన మహానుభావుడు అని ఎల్లంపేట్ జగన్ గౌడ్ చెప్పారు.ఈకార్యక్రమంలోజిల్లా నాయకులు సుధాకర్ నాయక్ నాగేశ్వర్ నాయక్ గోపి నాయక్ చందర్ నాయక్ మంగ్య నాయక్ సునీత నాయక్ రాఘవ రెడ్డి మహేష్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ శివారులో పులి సంచారం ప్రజలు జర జాగ్రత్త

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మంచిర్యాల్ జిల్లా తాండూర్ ఫిబ్రవరి 15**





కొద్దీ రోజులుగా అడవుల్లో పులి సంచారం అధికమై పోయింది. కన్నాల, మాదారం, అంకుశం అడవుల్లో పులి సంచరించిన విషయం తెలిసిందే. తాజాగా గోపాల్ నగర్ గ్రామ శివారులోని అడవిలో పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ బీట్ ఆఫీసర్ గోపి కృష్ణ నిర్ధారించడం కలకలం రేపుతోంది. స్థానికంగా ఉన్న మంచినీటి బావి వద్ద పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

**కరపత్రం దినపత్రిక ఫిబ్రవరి 15 గాజువాక**



వాసవీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్లబ్ గవర్నర్ తమ్మన అమర్నాధ్ ఆదేశాల మేరకు గాజువాక వాసవీ కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.క్లబ్ రీజినల్ చైర్మన్ కొల్లూరు రమేష్ పర్యవేక్షణలో వందే భారత్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.వాసవీ క్లబ్,వనిత క్లబ్,ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులంతా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా 50 వ సారి రక్తదానం చేసిన కేశారపు సతీష్,రామకృష్ణ లను అభినందించి సత్కరించారు.అనంతరం క్లబ్ ప్రతినిధులు కులుకూరి మంగరాజు,కేశారపు సతీష్ మాట్లాడుతూ సామాజిక సేవకు వాసవీ క్లబ్ లు ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు.వేసవి కాలంలో రక్త నిల్వలు తక్కువగా ఉండడం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందక ఇబ్బందులు ఎదురవుతాయని దానిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.కార్యక్రమంలో కూరా రమేష్,గుండా శరత్ చంద్ర గుప్తా, గంధం సాయి,కటకం శైలజ,బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి వినోద్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రితో మేయర్ మహమ్మద్ వసీం భేటీ.

**కరపత్రం రాయలసీమ ఇంచార్జ్ ప్రతినిధి ఫిబ్రవరి 15**



మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం భేటీ అయ్యారు. ఇటీవల వైసీపీలో చేరిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. సీనియర్ నేతగా,జిల్లాలో అన్ని ప్రాంతాల్లో గుర్తింపు పొందిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైసీపీలో చేరడం పార్టీ మరింత బలోపేతంకు దోహదపడుతుందని మేయర్ వసీం ఆశాభావం వ్యక్తం చేశారు. అనుభవజ్ఞుడు, సీనియర్ నేత అయిన ఆయన సలహాలు సూచనలతో మరింత ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,కార్పొరేటర్లు రహంతుల్లా,కమల్ భూషణ్,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,నాయకులు కుళ్లాయి స్వామి,కాకర్ల శీనా, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి వైపు యువత ముందుకు వెళ్లాలి: ప్రేమ కుమార్

**- గోదావరి స్పెషల్ నూతన హెూటల్ ప్రారంభించిన ప్రేమ కుమార్.**
**- నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచన**

**కూకట్ పల్లి కరపత్రం ఫిబ్రవరి 15**



జగద్గిరి గుట్ట రోడ్డు లోని హుడా పార్క్ పక్కనే మేడాసం రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ గోదావరిస్పెషల్ కాజు బిర్యానీ (వెజ్ అండ్ నాన్ వెజ్ ) హెూటల్ ను శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని హెూటల్ ప్రారంభించారు. అనంతరం రాజు ప్రేమ కుమార్ ని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని , మరికొందరికి ఉపాధి కల్పించిన మేడాలం రాజుని అభినందించారు . ఆహారం విషయంలో వినియోగదారుల ఆరోగ్యం పైన ముఖ్యంగా దృష్టి సారించి వారికి నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని నిర్వాహకులకు సూచించారు .ఈ హెూటల్ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , వేముల మహేష్ , ఎన్ . నాగేంద్రబాబు ,డి నాగేశ్వరరావు ,తిలక్ , పోలె బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన సాయి సహస్ర

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15**



నిర్మల్ కొత్త చేపల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వినతి పత్రం సమర్పించిన సాయి సహస్ర నూనెల 7 తరగతి విద్యార్థి కలెక్టర్ తో మాట్లాడుతూ గత సంవత్సరము నిర్మించిన కొత్త చేపల మార్కెట్ 40నుండి 50 లక్షలతో ప్రజల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించడం జరిగిందని ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి రాలేదని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాత చేపల మార్కెట్ దగ్గర ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను ఇబ్బందులను వివరించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అని ప్రకటనలో తెలిపారు.

## తాడిపత్రిలో సీఐ స్వచ్ఛ భారత్ రాయలసీమ ఇంచార్జ్ ప్రతినిధి

**కరపత్రం న్యూస్ ఫిబ్రవరి 15**



తాడిపత్రి పట్టణం లో పోలీసులు శనివారం భారత్ కార్యక్రమం నిర్వహించారు తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ సాయి ప్రసాద్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత ఉండే ప్రదేశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రం చేశారు ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతంలో అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలన్నారు

## శభాష్ తాడిపత్రి పోలీస్... గంటలోపే బ్యాగ్ అందజేత

**కరపత్రం రాయలసీమ ఇంచార్జ్ ప్రతినిధి ఫిబ్రవరి 15**



తాడిపత్రి పాత కోటకు చెందిన కవిత అను ఆమె ను రాయదుర్గం కు ఇచ్చి ఉండగా ఈ దినం మధ్యాహ్నం తన అత్తగారింటికి పోవడానికి పాత కోట నుండి ఆటోలో బస్టాండ్ కు బయలుదేరగా దారి మధ్యలో హ్యాండ్ బాగ్ పడిపోయినది బస్టాండ్ పోయిన తర్వాత ఆమె హ్యాండ్ బ్యాగ్ లేదని గుర్తించినది ఆ హ్యాండ్ బ్యాగ్ లో బంగారు నక్లెస్ ఒకటి, బంగారు చైన్ ఒకటి, సెల్ ఫోను కొంత డబ్బులు ఉండినాయి వెంటనే ఆమె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం తో తాడిపత్రి టౌన్ సిఐ పి .సాయి ప్రసాద్ తక్షణం స్పందించి సాంకేతిక సహాయంతో పోయిన ఆ హ్యాండ్ బాగ్ ను ఒక గంట లోపే గుర్తించి ఆ హ్యాండ్ బ్యాగ్ ను మరియు హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న గోల్డ్ నక్లెస్, గోల్డ్ చైన్ సెల్ ఫోన్ ఆమెకు అందచేయడమైనది

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు




అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వులు మేరకు ఈ దినం తాడిపత్రి రూరల్ స్ ఐ తరిమీ బాబు ఆధ్వర్యంలో సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా ఆటోకు సైబర్ సురక్ష బ్యానర్ను కట్టి అక్కడ ఉన్నటువంటి ప్రజలందరినీ సమకూర్చి సైబర్సురక్ష గురించి వివరించడమైనది. ఈమధ్య ప్రజలు చాలామంది సైబర్ నేరాలకు గురవుతున్నందున మండలంలోని అన్ని గ్రామాలకు సైబర్ నేరాలపై మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారు కాబట్టి ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి వాటిని పాటించి సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండవలెనని పోలీస్ వారు విజ్ఞప్తి చేయడమైనది.

## సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న అజ్మీరా శ్యామ్ నాయక్

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15**



ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎస్సార్ నగర్ అమీర్ పేట అల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర అగ్ర నాయకుల ఆధ్వర్యంలో సంత్ సద్గురు సేవాలాల్ జయంతి జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ స్తానిక జాతి పెద్దలు మేధావులు తదితరులు పాల్గొన్నారు.